## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–3 జనవరి 13, 2015

వరంగల్ జిల్లాకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును కలిశారు. టిఎన్‌జిఓలకు కడిపికొండలో 31 ఎకరాల భూమిని నివాస స్థలాల కోసం కేటాయించాలని, ఎన్‌జీఓస్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ బిల్డింగ్‌కు నిధులివ్వాలని కోరారు. వారి విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసి ఛైర్మన్ పరిటాల సుబ్బారావు, టిఎన్‌జిఓ అధ్యక్షుడు రాజేష్, గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, నాయకులు రత్నవీరాచారి, లక్ష్మణ్‌రావు, హసన్ తదితరులు ఉన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం